# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 2 ఏప్రిల్ 2024 : పేజీలు 8


## సికింద్రాబాద్
# సిట్టింగ్‌కు కష్టమే

- మరోసారి దక్కించుకునేందుకు కిషన్ రెడ్డి పాట్లు
- పజ్జన్న పై భరోసాతో బీఆర్ఎస్ ధీమా
- హస్త గతం చేసుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు
- ఈ సారి కిషన్ రెడ్డికి గట్టి పోటీ తప్పదంటున్న విశ్లేషకులు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో అత్యధిక సీట్లపై ప్రధాన రాజకీయ పార్టీలు గురిపె ట్టాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే..ఈ ఎన్నికల ను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. మరోసారి అత్యధిక సీట్లను కైవశం చేసుకుని తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ భావిస్తుండగా..కోల్పోయిన పట్టును సాధించేందుకు బీఆర్ఎస్ తహతహలాడుతోంది. బీజేపీ సైతం మోడీ మానియాతో తెలంగాణలో 10 ఎంపీ సీట్లను గెలుస్తామని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంటు స్థానంపై పోరు ఉత్యంఠ భరతితంగా సాగుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఈసారి సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి గెలువు అంత సులువు కాదనే అభిప్రాయం సర్వత్ర వ్యర్థమవుతుంది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిజెపి , బిఆర్ఎస్ ల నుండి నుంచి హేమాహేమీలు రంగం లో ఉండడం ముగ్గురు దిగ్గజాల మధ్య పోరు హోరాహోరీ సాగనుంది. గతంలో ఏక పక్షంగా సాగిన ఎన్నికలు ఈసారి ముగ్గురి మధ్య నువ్వానేనా అనేలా సాగుతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటీలో దిగ్గజాలను రంగంలో దించాయి. ప్రస్తుత కేంద్ర మంత్రి, సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి తిరిగి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి

మిగతా 2లో

## నరేంద్ర మోడీ
# విశ్వగురువు : కేవీఆర్

**మోడీ పాలననే దేశం కోరుకుంటోంది : కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**బీజేపీతోనే చేవెళ్ల అభివృద్ధి : కేవీఆర్**



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : నరేంద్ర మోదీ తన ప్రతిభ, నిబద్ధతతో విశ్వగురుగా కీర్తి పొందారని అన్నారు చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోనిబషీరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం కొనసాగింది.

మిగతా 2లో

## శ్రీ రామ్ నగర్‌లో
# పర్యటించిన ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు డ్రైనేజీ మరియు రోడ్ల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తనను భారీ మెజారిటీ గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు పెంట రెడ్డి, లక్ష్మి నారాయణ ,జగ్గ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

- వేసవికాలంలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి ఒక్కరూ అగ్నిమాపక నిబంధనలు పాటించాలి
- యజమానుల నుండి మొదలుకొని పని వారి వరకు రూల్స్ తెలుసుకోవాలి
- పరిశ్రమల, గోడౌన్ల యజమానులు జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేయాలి
- కూకట్‌పల్లి సబ్ డివిజన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాసరావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కూకట్పల్లిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్లో కూకట్పల్లి డివిజన్లోని గోడౌన్లు, వాణిజ్య సంస్థల పరిశ్రమల యజమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కింది లైన్లో అగ్నిమాపక చర్య తర్వాత వెంటనే తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. పరిశ్రమ/గోడౌన్/భవనం వద్ద వివిధ రకాల అగ్ని ప్రమాదాలు మరియు అగ్నిమాపక యంత్రాలు అమర్చాలని తెలిపారు. ఏదైనా అగ్ని ప్రమాద సంఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ ఇతర అత్యవసర సేవలకు వీలైనంత తొందరగా తెలియజే యాలని అన్నారు. ప్రమాదాల సమయంలో మానవ, ఆస్తి నష్టాన్ని నివారించడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సూచించిన మార్గదర్శకాలు, నియమాలు, నిబంధ నలను అనుసరించడం తప్పకుండా పాటించాలని సూచించారు. సమావేశంలో ఎస్హెచ్ఓ కూకట్పల్లి, ఎస్హెచ్ఓ కెపిహెచ్బి, ఎస్హెచ్ఓ బాచుపల్లి కూకట్పల్లి డివిజన్లోని ఎస్ఐలు అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ సిట్టింగ్‌కు కష్టమే

**మొదటి పేజీ తరువాయి** :మాజీమంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ ను ఆ పార్టీ అధినేత కెసిఆర్ వ్యూహాత్మకంగా రంగంలోకి దించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీలో ఉన్నారు. ఈ స్థానం నుంచి ముగ్గురు ఉద్దండులు పోటీలో ఉండడంతో పోరు రసవత్తరంగా ఉంటుందనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ 6, ఎంఐఎం ఒక స్థానంలో విజయం సాధించింది. కాంగ్రెస్, బీజేపీలు ఒక్క నియోజకవర్గం లో కూడా విజయం సాధించలేకపో యాయి. అయితే ఈ నియోజకవర్గాల్లో బీజేపీకి గట్టి పార్టీ క్యాడర్ ఉంది. బీఆర్ఎస్ సైతం అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించి గెలువు ధీమాతో ఉంది. మోదీ బలంతో తిరిగి విజయం సాధించాలని బీజేపి ఉవ్విల్లూరుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను అభ్యర్థిగా ప్రకటించి గెలువు ధీమాతో ముందుకు వెళుతుంది. బీజేపీ నుంచి పోటీలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి తన అదృాఎష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అంబర్ పేట అసెంబ్లీ స్థానం నుంచి మూడు పర్యాయాలు కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వెయ్యి ఓట్ల తేడాతో ఆయన ఓటమిపాలయ్యారు. ఆరు నెలల తర్వాత జరిగిన లోక్ సభ సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి పోటీచేసిన కిషన్ రెడ్డి 90 వేలపై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తర్వాత కేంద్ర మంత్రి వర్గంలో కిషన్ రెడ్డి మంత్రి పదవిని దక్కించుకున్నారు. అయితే శాసనసభ్యుడుగా ఉన్న సమయంలో కిషన్ రెడ్డి ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారు. లోక్ సభ సభ్యుడిగా గెలిచి కేంద్ర మంత్రి అయినప్పటి నుంచి కిషన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో లేరనే ఆరోపణలు వచ్చాయి. టైట్ సెక్యూరిటీ మధ్య ఉండే కిషన్ రెడ్డిని సామాన్య ప్రజలు కలవడం గగనంగా మారింది. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు చెప్పుకుందామని కేంద్రమంత్రి పర్సనల్ అసిస్టెంట్లకు ఫోన్ చేస్తే వారు స్పందించేవారు కాదని విమర్శలు వచ్చాయి. గల్లీ నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగిన కిషన్ రెడ్డి తమకు అందుబాటులో ఉండరని అభిప్రాయం ప్రజల్లో సర్వత్ర వ్యక్తం అయ్యింది. అయితే ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో లేని కిషన్ రెడ్డి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచి తిరిగి గల్లీలలో ప్రచారానికి వస్తుండడం విమర్శలకు దారితీస్తుంది. అదేవిధం గా బీఆర్ఎస్ నుంచి ఉద్యమకారుడు మాజీమ ంత్రి, సికింద్రాబాద్ శాసనసభ్యుడు పద్మారావు గౌడ్ పోటీలో ఉన్నారు. సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావుగౌడ్ పేరును కేసీఆర్ ప్రకటించగానే పార్టీ కేడర్ లో జోష్ మొదలైంది. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడిగా పేరున్న పద్మారావు గౌడ్ ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీ ఇస్తున్నారు. సికింద్రాబాద్, సనత్ నగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలలో పద్మారావుకు మంచి పట్టు ఉంది. మిగతా నాలుగు నియోజక వర్గాల్లో పద్మారావు గౌడ్ కు పార్టీ క్యాడర్, అభిమా నులు ఉండడంతో విజయమే లక్ష్యంగా ఆయన ముందుకు వెళ్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ కు ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో మంచి పట్టుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయనకు అందరితో పరిచయాలు ఉన్నాయి. కాంగ్రెస్ తో బిఆర్ఎస్ శ్రేణులు సైతం ఆయన విజయానికి కృాఎషి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి..

# నరేంద్ర మోడీ విశ్వగురువు : కేవీఆర్





**మొదటి పేజీ తరువాయి :** గొట్టిగకుర్దు, నావల్, పార్వతిపల్లి,నీలపల్లి, ఇస్మాయిల్ పూర్ తండా, మెయిల్ వర్, ఎక్మల్, ముంతన్ గౌడ్, బషీరాబాద్ గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రానున్న ఎన్నికల్లో బీజేపీ మరోసారి ఘన విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు్చ పొరుగున ఉన్న శత్రు దేశాలైన పాకిస్థాన్, చైనా నుంచి భారత్ దేశాన్ని కాపాడేందుకు నరేంద్ర మోదీ శక్తి వంచన లేకుండా పాటు పడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. భారతదేశంతో పాటు ప్రపంచ శాంతికి పాటుపడుతున్న మోదీని.. ప్రస్తుతం విశ్వగురువుగా ప్రపంచదేశాల అధినేతలు కీర్తిస్తున్నారని ఆయన చెప్పారు. మరోసారి దేశంలో మోదీ పాలన కావాల్సిన అవసరం ఉందని ప్రతీ భారతీయుడు కోరుకుంటున్నారన్నారు. నరేంద్ర మోదీ స్ఫూర్తితో చేవెళ్ల అభివృాఎద్ధికి పాటుపడుతాన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక పథకాలను కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు.. ఆ విషయాన్ని ప్రజలకు తెలియకుండా దాచిపెట్టాయని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించడం ద్వారా చేవెళ్ల నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపించేందుకు కృాఎషి చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. ఇక బీజేపీ ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లాకు చెందిన బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వడ దెబ్బనుంచి రక్షించుకుందా పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అందుకు ప్రతి ఆశా,బస్తీ దవాఖాన పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. పాకెట్స్‌ను సరిపోయే విధంగా నిల్వ ఉంచుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వడదెబ్బనుంచి రక్షించుకుందా అనే ప్రత్యేక పోస్టర్‌ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పగటిపూట ఉష్ణోగ్రలు పెరిగినందున చిన్న పిల్లలు,వృద్దులు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా తగిన అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బనుంచి రక్షించుకోవడానికి చేయవల్సిన,చేయకూడనివి,వడ దెబ్బకు గురైన వారికి చికిత్స విధానం,చికిత్స ,వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే లా ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆశా,బస్తీ దవాఖాన,పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సరిపోయేవిధంగా ఓ.ఆర్.ఎస్. పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బస్తీ దవాఖాన,పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. ,ఐ.వి. ఫ్లూయిడ్స ఇతర మందుల వివరాలను ప్రతి రోజు ఉదయం 9.00 గంటలవరకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. వడదెబ్బను నివారించడానికి ఒక ఓరియంటేషన్ ట్రైనింగ్ సిబ్బందికి ఇప్పించాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్,కదిరవన్,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీకళ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హర్ష,జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ జె. రాములు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఏన్నికల దృష్ట్యా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సోమవారం నాంపల్లి నియోజకవర్గంలోని జాందార్‌నగర్, రేతిబౌలి,మెహిదీపట్నం,ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ,వివేకానందనగర్, భోజగుట్ట,గుడిమల్కాపూర్,హనుమాన్ టెంపుల్,మార్కండేయనగర్ తదితర బస్తీల్లో కేంద్ర మంత్రి కార్నర్ మీటింగ్‌లను నిర్వహించి,వచ్చే ఏన్నికల్లో మరోసారి తననే సికింద్రాబాద్ ఏం.పి.గా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతంరావు, నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్‌తోపాటు పలువురు బి.జె.పి. సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులను సత్కరించిన నగర పోలీస్ కమిషనర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మార్చి,31 వ తేదిన విధులనుంచి పదవీ విరమణ పొందిన పోలీసు అధికార,సిబ్బందిని ఘనంగా సత్కరించేందుకుగాను ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రిటైర్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ ఎక్స్ ఆఫీషియో చైర్మన్ జె. పరిమళ హనా నూతన్,హైదరాబాద్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి,కార్యదర్శిల తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పాల్గొని రిటైర్ అయిన పోలీసు అధికార,సిబ్బందికి ప్రత్యేకంగా మెమోంటోలను అందజేశారు. మార్చి నెలలో రిటైర్‌మెంట్ అయినవారిలో ముగ్గురు అదనపు డి.సి.పి.లు,ఒక ఇన్‌స్పెక్టర్,7గురు ఎస్.ఐ.లు,10ఏ.ఎస్.ఐ.లు,4గురు హెచ్.సి.లు,ఎల్.జి.ఎస్. ఒకరుకల్పి మొత్తం 29 మంది రిటైర్ అయినట్లు నగర పోలీసు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన లాంఛనంగా యూనియన్ నాయకులతోకల్పి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహ్మద్ ఆసిఫ్‌ఖాన్, జాయింట్ సెక్రెటరి సి.నవీన్‌కుమార్,కోశాధికారి జి.ఎస్.ఎం.విక్టర్, డైరెక్టర్ కొణిదల రత్నాకుమారి, ఏ.ఎస్.డి. శాంతి,కేశవ్ మామిడి,డి. లక్ష్మణ్‌కుమార్,పి. వినీత్‌తోపాటు సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మంథన్ పాఠశాల ఆధ్వర్యంలో తెల్లాపూర్ చెరువులో వ్యర్థాల తొలగింపు

## - 28 కుటుంబాలకు డస్ట్‌బిన్‌లు పంపిణీ



హైదరాబాద్, ఏప్రిల్ 2024: చెత్త పేరుకుపోయి పర్యావరణానికి హానికరంగా ఉన్న హైదరాబాద్‌లోని తెల్లాపూర్ చెరువును మంథన్ పాఠశాల విద్యార్థులు శుభ్రపరి చారు.ఐ ఎస్ పీ చేంజ్‌మేకర్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా మంథన్ స్కూల్ హైదరాబాద్ సీఓఏపీ(కమ్యూనిటీ ఔట్రీచ్ అండ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్) క్లబ్ ఈ బాధ్యత తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ నిర్వహణను ప్రోత్సహించడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగించడం,సమీపంలో నివసించే వారితో చురుకుగా పాల్గొనడం లక్ష్యంగా పెట్టుకుంది. చెరువు,పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పని చేశారు. చెరువు సమీపంలో నివసించే నివాసితులు వ్యర్థాలను పారవేసే అలవాట్లను అర్థం చేసుకోవడానికి విద్యార్థులు ప్రాథమిక సర్వే నిర్వహించారు. ఈ సర్వే లక్షిత ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు చెరువు పరిసర ప్రాంతాల చుట్టూ శుభ్రం చేశారు. ఎప్పటి నుంచో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర కాలుష్య కారకాలతో సహా చెత్తను తొలగించారు. నీటిపై వ్యర్థాలను పారవేయడం వల్ల కలిగే హానికరమైన ప్రభావంపై నివాసితులకు అవగాహన కల్పించారు. పొడి, తడి చెత్తను వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై సమాచార సెషన్‌లు నిర్వహించారు. తెల్లాపూర్ చెరువు సమీపంలో నివాసం ఉంటున్న సుమారు 28 కుటుంబాలకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి రెండు డస్ట్‌బిన్‌లు ఇచ్చారు. ఒకటి పొడి చెత్త కోసం (నీలం స్టిక్కర్) ఇంకొకటి తడి చెత్త కోసం (ఆకుపచ్చ స్టిక్కర్) అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందించిందన్నారు. సహజ వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించామని తెలిపారు. నివాసితులు కూడా చురుకుగా పాల్గొన్నారన్నారు. జీహెచ్ఎంసీ కూడా రంగంలోకి దిగిందన్నారు. క్లీనింగ్‌లో విద్యార్థులకు సహకరించేందుకు కార్మికులను పంపించిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని చూస్తే గర్వంగా ఉందన్నారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

## వాల్వోలిన్ కమ్మిన్స్ ఇండియా తన ముస్కాన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా మెకానిక్ కమ్యూనిటీ పిల్లలకు సాధికారత కల్పన

హైదరాబాద్: మేజర్ న్యూస్: ప్రముఖ గ్లోబల్ లూబ్రికెంట్ తయారీదారు, ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తిలో అగ్రగామి అయిన వాల్వోలిన్ కమ్మిన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెకానిక్ కమ్యూనిటీకి స్థిరంగా మద్దతునిస్తూ, వారి నైపుణ్యాభివృద్ధికి సహాయం చేస్తూ, వారి సహకారాన్ని అందిస్తోంది. ఇటీవల, కంపెనీ మెకానిక్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి కుటుంబాలను సన్మానించడానికి ఢిల్లీలోని సంజయ్ గాంధీ ట్రాన్స్పోర్ట్ నగర్లో మెకానిక్స్ మీట్ను నిర్వహించింది.కమ్మిన్స్ ఇండియా వారి స్కాలర్షిప్ ప్రోగ్రామ్, నర్చరింగ్ బ్రిలియెన్స్ కింద ఇంజనీరింగ్ కళాశాల స్కాలర్షిప్తో విద్యార్థులను సత్కరిస్తుంది. ముస్కాన్ చొరవ డ్రైవర్లు, మెకానిక్లు, ఇడబల్యుఎస్ కి చెందిన పిల్లలకు విద్యా సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, వాల్వోలిన్ కమ్మిన్స్ ఉద్యోగులు తమ పనివేళల వెలుపల వారి సమయాన్ని స్కాలర్షిప్ గ్రహీతలకు మార్గదర్శకత్వం వహించడానికి స్వచ్ఛందంగా అందించారు, వారికి జీవితంలోని వివిధ కోణాల్లో మార్గనిర్దేశం చేశారు. ఈ రోజు వరకు, స్కాలర్షిప్ ప్రణాళికలో కొనసాగుతున్న మద్దతుతో 3660 మంది పిల్లలకు ప్రయోజనం చేకూర్చింది.ముస్కాన్ స్కాలర్షిప్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాల ద్వారా, వాల్వోలిన్ కమ్మిన్స్ కమ్యూనిటీలకు సాధికారత కల్పించడానికి, యువ మనస్సుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రతి బిడ్డ వారి పరిస్థితులతో సంబంధం లేకుండా వారి కలలను కొనసాగించేలా అడ్డంకులను అధిగమించే అవకాశాలను సృష్టించాలని మేము విశ్వసిస్తున్నాము. గౌరవ్ డాంగ్, వైస్ ప్రెసిడెంట్ ఫైనాన్స్



ఆసియా, వాల్వోలైన్.వాల్వోలైన్ మేనేజింగ్ డైరెక్టర్ . సందీప్ కలియా, వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పిన ఈ చొరవ పట్ల గర్వాన్ని వ్యక్తం చేశారు. మెకానిక్ కుటుంబాల పిల్లల భవిష్యత్తును భద్రపరచడానికి ముస్కాన్ స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ఆయన హైలైట్ చేశారు, సవాలు పరిస్థితులు ఉన్నప్పటికీ వారి ఆకాంక్షలను కొనసాగించడానికి వీలు కల్పించారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి-బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరోగ్యానికి,శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని,మ్యాచ్ పాయింట్ బాడ్మింటన్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు అన్నారు. తమిళనాడు ఓపెన్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్-9 బాలికల విభాగంలో రాణించిన సాన్వి లట్టాలను సోమవారం ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ముప్పాల వేణు అభినందించారు. అనంతరం ముప్పాల వేణు మాట్లాడుతూ సాన్వి లట్టాల చిన్న వయస్సులోనే ఎంతో అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఆమె బ్యాడ్మింటన్ ఆటలో మరింత ప్రతిభను కనబర్చి,పలు విజయాలను సాధిస్తుందని ఆయన జోస్యం పలికారు. అండర్-11 విభాగంలోసైతం పోరాడి సెమి ఫైనల్‌కు చేరుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. తమ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదినుంచి సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు,ఈ అవకాశాన్ని బ్యాడ్మింటన్ ఆటపట్ల ఆసక్తి ఉన్నవారు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్నపల్లి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానన్నారు.





# ఇఫ్తార్ విందులో అజారుద్దీన్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. నవజవానే మొహల్లా రహ్మత్‌నగర్ వారు స్థానికంగా ఉన్న మజ్జీద్ ఏ బిలాల్ మజ్జీద్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎంపి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్ స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మగ్రీబ్ నమాజ్‌లో పాల్గొన్న అనంతరం అజారుద్దీన్ మజీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలతో కలిసి నిన్నటి ఉపవాస దీక్షను విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్జీద్ కమిటీ సభ్యులు సయ్యద్ అజీజ్ హుస్సేన్, యండీ మొహసీన్, ఇమ్రాన్, సర్వర్, అబ్రార్, సోను, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు, సూచిరిండియా అధినేత లయన్ కిరణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని సూచిరిండియా అధినేత లయన్ కిరణ్ అన్నారు. సోమవారం మెర్క్యూరే హోటల్ లో సూచిరిండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ కిరణ్ మాట్లాడుతూ...ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనాథ ముస్లిం బాలలకు ఇఫ్తార్ విందు తో పాటు బట్టలు అందజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నవారు రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానే శ్వర్ 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర సంఘం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ విచ్చేసి,ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కేక్ తినిపించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా రామాయణ కల్పవృక్షం



హైదరాబాద్, ఏప్రిల్ 2024: సంగీత, నృాఎత్య మహోత్సవం అయినరామాయణ కల్పవృాఎక్షం హైదరాబాద్‌లోని సీసీఆర్టీ క్యాంపస్‌లో ముగిసింది. ఈ ఉత్సవాలు కళా ప్రియుల మనస్సును దోచుకున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే, ఈ ఉత్సవాలకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధి చెందిన కళాకారులు తమ్ అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఇందులో క్లాసికల్ నుంచి పాపులర్ వరకు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రదర్శనలతో పాటు చర్చలు, వర్క్‌షాప్‌లు, సంస్కృాఎతం, డిజిటల్ కళలు, పుస్తక ఆవిష్కరణలు జరిగాయి. చివరి రోజు కార్తీక్




అయ్యర్ థ్రిల్లింగ్ సంగీతం ప్రేక్షకులను కట్టిపడేసింది. రిజాయిసింగ్ ఇన్ రఘు – బ్యాండ్ ఫ్యూజన్ సంగీతంలో ప్రసిద్ధ కర్ణాటక సంగీతం ఎంతో హాయిగా సాగింది. అది ప్రేక్షకులను నృాఎత్యంతో పాటు చప్పట్లు కొట్టేలా చేసింది. అంతకుముందు దుష్యంత్ శ్రీధర్ ఉపన్యాసం ఇచ్చారు. ఆభాస్ మాల్దాహియార్ తాజా చారిత్రక పుస్తకం – బాబర్ – ది చెస్‌బోర్డ్ కింగ్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం రచయిత శివకుమార్‌తో చేసిన చర్చ చరిత్ర రచనలో అనేక అంశాలను స్పృాఎశించింది. ఈ సందర్భంగా రామాయణ కల్పవృాఎక్షం క్యూరేటర్ ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ ఈ మూడు రోజుల ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. ఉత్సవాలకు గురువులు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామీజీ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆధ్యాత్మిక గురువులు తమ వీడియో సందేశాలను పంపడం ద్వారా ఈ ఉత్సవాలను ఆశీర్వదించారని తెలిపారు. దాజీ, శారదాపీఠం, జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి, జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి, శ్రీ శతావధాని బ్రహ్మశ్రీ లలితాదిత్య చక్కని సందేశాలు పంపారన్నారు.

# మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగిలి రావు ఆదేశాలతో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి అధ్యక్షతన సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీలను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలకు సంబందించిన నియామక పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లడుతూ మహిళల అన్ని రంగాల్లో ముందుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్క మహిళకు వివరించి అందరికి పథకాలు అందేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫియా బేగం, సెక్రటరీ జాజుల రమ్య, అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చింతల్‌కుంటలో శ్రీ వైష్ణవి మహిళా మండలి వారి చలి వేంద్రం ప్రారంభం

### శ్రీ వైష్ణవి మహిళా మండలి సేవా కార్యక్రమాలు హర్షణీయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు శ్రీ వైష్ణవి మహిళా మండలి వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా చింతల్‌కుంట ప్రధాన రహదారి పై షో రూమ్ పక్కన వారి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఉగాది దాటకముందే భయంకరంగా మండుతున్న ఎండల భయానక వతావరణంలో భూ మాత కాలుష్యం, ప్రజల ఆరోగ్యం, లోపిస్తున్న పచ్చదనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ గ్రాసుల స్థానంలో మట్టిలో త్వరగా కలిసి పోయే పేపర్ గ్లాసులు, ప్రాణం తీసేసిన పూల బొకేల స్థానంలో పచ్చదనాన్ని పెంచే పూల మొక్కలను కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు అందిస్తు ఆదర్శంగా నిలిచారు శ్రీ వైష్ణవి మహిళా మండలి ప్రతినిధులు. శ్రీ వైష్ణవి మహిళా మండలి ఏర్పాటు చేసిన చలివేంద్రం పలువరు పర్యావరణ ప్రేమికులను, బాటసారులను ఆకర్శించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, తెలంగాణ గౌడ సంఘం అద్యక్షులు వేములయ్యగౌడ్ లతో కలిసి పర్యావరణ ప్రేమికుడు, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీ మతి జ్యోతి సాయి మాట్లాడుతూ ఎండాకాలం బాటసారులు, వాహనచోదకుల దాహార్తిని తీర్చేందుకు దశాబ్దకాలం పైగా ప్రతి సంవత్సరం రెండు నెలల పాటు మహిళా మండలి సభ్యులు, దాతల సహకారంతో చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలి ప్రతినిధులు భాగ్యలక్ష్మి, పద్మ, శశికళ, అనుపమలతో పాటు జనప్రియ హోమ్స్ నివాసులు పాల్గొన్నారు.

## స్వయంశక్తితో ముందుకు వచ్చే వారిని ఆదరిద్దాం : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదిమందికి ఉపాధి కల్పించే మంచి మనసున్న యువతను ఆదరించాలని, ఎల్లప్పుడూ వారికి తన సహాయ సహకారాలు ఉంటాయని బండి రమేష్ తెలిపారు. కెపిహెచ్బి కాలనీ నాల్గవ ఫేస్ ఆర్టీవో ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మన ఊరి మెస్ ను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు, గాలి బాలాజీ, శ్యాంసుందర్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, మగ్ధూమ్, సంధ్య, వనజ, పి. ఆర్. నాయుడు, దుర్గ, సరోజ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## 10సెక్యూరిటీ గార్డ్స్ నిఘా పటిష్ఠంగా ఉండాలి

### ఇన్స్‌పెక్టర్ యు. చంద్రశేఖర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అపార్ట్మెంట్స్ వద్ద సెక్యూరిటీ గార్డ్స గా పనిచేస్తున్నవారు కొత్త వ్యక్తుల కదలికలను గమనిస్తూ ఉండాలని నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అపార్ట్మెంట్ల ఎదుట సెక్యూరిటీ గాడ్స గా పని చేస్తున్న వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అపార్ట్మెంట్ల వద్ద సెక్యూరిటీ గార్డుల నిఘా పటిష్టంగా ఉండాలని చెప్పారు. అపార్ట్మెంట్లలోకి కొత్తగా వచ్చి వెళ్తున్న వారిని జాగ్రత్తగా గమనించాలని అన్నారు. వారి వివరాలను నమోదు చేయడంతో పాటు వారు వచ్చే పనిని కూడా తెలుసుకోవాలని చెప్పారు. ఈ మధ్యకాలంలో అపార్ట్మెంట్లలో అనుకోని సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో సెక్యూరిటీ గార్డ్స యొక్క నిఘా లోపభూయిష్టంగా ఉంటుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన కొన్ని సంఘటనలు వారికి వివరించారు. అనంతరం విధి నిర్వహణలో వారు చేయాల్సినవి , చేయకూడని పనులపై సమగ్ర వివరణ అందించారు. అనంతరం ఆ సెక్టార్ ఎస్సై నెంబర్లు వారికి అందజేశారు. అనుకోని సంఘటనలు ఎదురైతే ఈ నెంబర్ ద్వారా స్టేషన్కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్యూరిటి గాడ్స ప్రాధాన్యత కూడా తమతో పాటు ముఖ్యమైనదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు, ఇతర సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్స తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి ని శాలువా తో సత్కరించి టోపీ పెట్టి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చున్ను పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హామీ ఇచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. అనతి కాలంలోనే పథకాలు పేద ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృాఎద్ధి పథం వైపు నడుస్తుంది అని అన్నారు. సీఎం అడుగు జాడల్లో రాష్ట్ర అభివృాఎద్ధికి, పార్టీ పటిష్టత కు కృాఎషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృాఎద్ధి లో నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్ వెంట ఉంటామని అన్నారు. రంజాన్ మాసంలో తాను నిర్వహించే ఇఫ్తార్ విందు కు ఆహ్వానించాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీంకు, హైమ్మద్ , మధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు







కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ విజయపురి కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ పున:ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలకు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో నిర్వహిస్తున్న మహాగణపతి పూజ శాంతి హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, ప్రెసిడెంట్ ఎండి. రియాజ్, ప్రధాన కార్యదర్శి మల్లం శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు బాలు నేత, శ్రీధర్, సుజాత, మహేష్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, కోశాధికారి శశి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు జల్ల లక్ష్మీ నాద్, భాస్కర్ గౌడ్, మారుతి నగర్ అధ్యక్షులు గణేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మదన్ గౌడ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఘనంగా కల్యాణ మహోత్సవం





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ మదినగూడాలో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మల్లిఖార్జున స్వామి , శ్రీ భ్రమరాంబ దేవి, శ్రీ క్యాతమ్మ దేవతల కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాత్రి నాథ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, మహేందర్ ముదిరాజు, సాయి గౌడ్, వెంకటేష్ గౌడ్, బాబు మోహన్ మల్లేష్, జనార్దన్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్, మధుకర్, మల్లేష్ యాదవ్, బాల్ రాజు యాదవ్, బీరప్ప యాదవ్,కిషోర్, వేణు గౌడ్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ప్రాణం నిలబెట్టడం అనేది గొప్ప విషయం

**మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ రక్త దాన అవగాహన కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్**

**ఏప్రిల్ 10న సాహెబ్‌నగర్ రక్తదానం శిబిరంలో పాల్గొందాం రక్తదానం చేద్దాం**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమనిషి ప్రాణం నిలబెట్టడం అనేది చాలా గొప్ప విషయం అని ఒక్క సారి ప్రాణం పోతె రాదని, ప్రాణాలు కాపాడుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ అన్నారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను నిలిపే అవకాశం కలుగుతుందని, కాబట్టి యువకులు, ఆరోగ్య వంతులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు. రక్తదానం చేయడం ద్వారా మరింత ఆరోగ్య వంతులుగా మారుతారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆకృతి సుధాకర్ మాట్లాడుతూ అన్ని దానాలలో గొప్ప దానం అయిన రక్తాన్ని దానం చేయడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఇలాంటి రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వల పెంపు కోసం తన వంతు కృషి చేస్తున్న చేపూరి శంకరయ్య అభినందనీయులన్నారు. మనిషిని బతికించడం కోసం ఉపయోగపడే రక్తదానం కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఏప్రిల్ 10వ తారీఖున సాహెబ్‌నగర్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేయనున్న రక్తదానం శిబిరంలో విజయవంతం కావాలని ఎక్కువ సంఖ్యలో యువత రక్త దానం చేయాలని ఆకృతి సుధాకర్ ఆకాంక్షించారు. చేపూరి శంకరయ్య మాట్లాడుతూ భారత దేశంలో రోజు రోజుకు రక్తం అందక తలసేమియా బాధితులు 12వేల మంది మరణిస్తున్నారని, అందుకోసం అందరం ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో యోగాపతి, సిహెచ్. చైతన్య తదితరులు పాల్గొన్నారు,.

# విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి, కాలభైరవ సహిత నవగ్రహ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అమ్మవారు వివిధ రూపాలలో ఆవిర్భవించారని అందులో ఒకటే భద్రకాళి అవతారమని అన్నారు. అమ్మవారిని కొలవడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు కార్యసిద్ధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మూల బసవరాజ్, కళ్యాణ్ రావ్, రాజప్ప, రాజయ్య స్వామి, రామయ్య స్వామి, ప్రకాష్, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన జహంగీర్ బాబు గౌడ్

**కండువా కప్పి ఆహ్వానించిన మల్‌రెడ్డి రాంరెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు జహంగీర్ బాబు గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఆయన రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేసి కొన్ని కారణాల వల్ల పార్టీ మారడం జరిగిందని, ప్రస్తుతం తన సొంత గూటికి తిరిగి రావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా జహంగీర్ బాబుగౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానించిన మల్‌రెడ్డి రాంరెడ్డి, సోదరుడు పన్యాల జైపాల్‌రెడ్డిలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇఫ్తార్



రంజాన్ సందర్భంగా జీవిఆర్ కరా టే అకాడమీ ఆధ్వర్యంలోఇఫ్తార్ విందు ఏర్పాటు చేశా రు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధన లు చేశారు
**:ముషీరాబద్ మేజర్ న్యూస్**

# సమీక్ష



లోక్ సభ ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక సమీక్ష లో భాగంగా, ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ బూత్ సమన్వయకర్త( కోఆర్డినేటర్)ల, సమావేశం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా మోర్చ జాతీయ అధ్యక్షులు,రాజ్య సభ సభ్యులు శ్రీ డా కె. లక్ష్మణ్ పాల్గొన్నారు
**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**



మండపల్లి ఆర్ట్స అసోసియేషన్ ఆధ్వర్యం లో ప్రమీలా కావురం నాటికను ప్రదర్శించారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## కేజ్రీవాల్‌కు మద్దతుగా ఢిల్లీ తరలిన ఆప్ నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అరవింద్ కేజ్రీవాల్ కి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో మార్చ్ 31న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... ఈడీలతో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చాలని చూస్తే రానున్న లోక్సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## గీతం స్కాలర్ చిద్విలాస్ కూరపాటికి పీహెచ్‌డీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సెర్చ్, హై దరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి చిద్విలాస్ కూరపాటిని ,డాక్టరేట్ వరించింది.'క్రోమోన్ డెరివేటివ్ల సంశ్లేషణ: భవిష్య క్యాన్సర్ నిరోధక కీమోథెరఫీ పద్ధతి అభివృాఎద్ధి, జీవ మూల్యాం కనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ సరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి.రాంబాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో' ఈ విష యాన్ని వెల్లడించారు..ఈ పరిశోధనలో, జీవశాస్త్రపరంగా మరుకెన్గ సహజ ఉత్పత్తి అయిన పొంగరోటిన్ ఉత్పత్తికి నూతన సింథటిక్ మార్గాన్ని కనుగొనడమే గాక స్పిరో–క్రోమోన్ హెడ్రా క్సిమిక్ యాసిడ్ డెరివేటివ్ ను రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. హెచ్ డీఏసీ–6, 8 ఎంజైమైలకు వ్యతిరేకంగా వాటి జీవసంబంధ కార్యక లాపా లను విశ్లేషించారన్నారు. నానోమోబార్ సాంద్రతలలో ఈ ఎంజెమ్ లపై గణనీ యమైన నిరోధక ప్రభావాలను ప్రదర్శించే మూడు సమ్మేళనాల ఆవిష్కరణకు దారితీసినట్టు తెలియజేశారు. విద్విలాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ఎ సబ్బాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైంెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెర్చ్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహార్ రెజు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిప తులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి... వారి భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బండారి లేఅవుట్, రోడ్ నెంబర్ –3బీ కమ్యూనిటీ హాల్ నందు హమారా కిడ్స్ 6వ వార్షికోత్సవ వేడుకకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలు నిర్వహించిన పలు సాంస్కృాఎతిక కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయలతో మంచి విద్యను అందిస్తున్న హమారా కిడ్స్ స్కూల్ యాజమాన్యనికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటలతో క్రమశిక్షణతో మెదిలి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హమారా కిడ్స్ స్కూల్ డైరెక్టర్ పదమజా అమర, ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ బృాఎందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఆనంద్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రంగస్థలానికే కీర్తి కిరీటం తెలుగు నాటకం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచ రంగస్థలానికే కీర్తి కిరీటం వంటిది తెలుగు నాటకం అని పలువురు కళాభిమానులు, పెద్దలు కొనియాడారు. సమాజాన్ని జాగృతం చేయడంలో నాటకానిది ఒకనాడు కీలక పాత్ర అని వారు పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని గత శుక్రవారం అలకాపురిలోని శృంగేరి జగద్గురు శంకరాచార్య సంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి పీఠం, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ అలకాపురి శంకరమఠంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ ముదిగొండ శంకర శర్మ హాజరై తెలుగు పద్య నాటక వైభవాన్ని కీర్తించారు. ఈ సందర్భంగా వారు నూతన హార్మోనియం ప్రారంభిం చారు. సౌత్ సెంట్రల్ రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ సి. రామక్రిష్ణ ప్రసంగిస్తు తెలుగు నాటక అభివృద్ధికి పలువురు కళాకారులు చేసిన సేవలను కొనియా డారు. సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవానికున్న ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా నాటకరంగ పుట్టుపూర్వో త్తరాలను విశదీకరించారు. సభలో ఆలయ ధర్మకర్త కె.వి. శ్రీనివాస్, కవి, రచయిత యం. బాలగంగాధరయ్య, వనస్థలిపురం రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ భార్గవ్ కళా నాట్య మండలి వారు శ్రీ కృష్ణ రాయ భారము నాటకంలోని ముఖ్య ఘట్టాన్ని ప్రదర్శించారు. నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా మల్దా వెంకటరమణ, అర్జునుడుగా బి. నారాయణస్వామి, దుర్యోధనుడుగా అచ్చంపేటకు చెందిన పెర్మల వేదవ్యాస వెంకటేశం నటించగా, పులిగడ్డ మంగపతిరావు సంగీతాన్ని, భాపనపల్లి పరమేశ్వర్ మేకప్‌ను సమకూర్చారని నిర్వాహకులు తెలిపారు. ఈ నాటకాన్ని బి. నారాయణస్వామి నిర్వహించగా, మల్లాది శ్రీ సాయి హరీష్ సహకారాన్ని అందించారు.

## కొత్తగా ఎన్నికైన పోలీసులకు శిక్షణ కాలం ఎంతో విలువైనది

### జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



సమావేశంలో పాల్గొన్న శిక్షణ పొందుతున్న మహిళా పోలీస్ సిబ్బంది

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమిలో శిక్షణ పొందుతున్న 280 మంది మహిళా ఎస్సిటిపిసి అభ్యర్థులు ఫంక్షనింగ్ అఫ్ డీపీవో – మెయింటనెన్స్ రికార్డ్ విషయం పైన శిక్షణ కోసం సోమవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అభ్యర్థులతో సమావేశమై మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు శిక్షణ కాలంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణ, ఏకగ్రాతతో శిక్షణ లో చెప్పే విషయాలను నేర్చుకోవాలన్నారు. పోలీస్ అధికారులకు శిక్షణ కాలం చాలా విలువైనదని, ఎవ్వరు ఇట్టి సమయాన్ని వృధా చేయకుండా శిక్షణలో చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు. శిక్షణ కాలంలో నేర్చుకున్న ప్రతి ఒక అంశం సర్వీస్ కాలంలో ఉపయోగపడుతుందని చెప్పారు. అభ్యర్థులకు ఏదైనా విషయంలో అనుమానం ఉంటే అధికారులకు అడిగి తెలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ జోతిర్మని, ఎఆర్ డిఎస్పి వీరేషం, టిఎస్పిఎ డిఎస్పిలు కృష్ణ, రవీందర్ రాజు, ఆర్ఐలు డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ చౌరస్తా వద్ద చలివేంద్రం

### ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దాహార్తి తీరుస్తుంది... కంతం కృష్ణారెడ్డి





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 01) : మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద సోమవారం అమృత చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కంతం కృష్ణారెడ్డి ప్రారంభించారు. శ్రీరామ ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దాహార్తి తీరుస్తుందని అన్నారు.రాజీవ్ రహదారిపై నుండి వివిధ గ్రామాల్లోకి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం చలి కేంద్రన్ని ఏర్పాటుచేసిన కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించి కార్యక్రమంనకు హాజరు అయినా ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ ను వారికీ అందించారు. ప్రతి వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని శ్రీరామ ఆటో యూనియన్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె వెంకటేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు గొలుసుల కరుణాకర్, మాజీ అధ్యక్షుడు తాడెం యాదగిరి, రసినఫిక్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చీర్యాలలో రెడ్డి సంఘం భవనం ప్రారంభం

### ముఖ్య అతిథులుగా హాజరైన సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ





కీసర,మేజర్ న్యూస్:రెడ్డిల హక్కుల సాధన కోసం రెడ్డి బిడ్డలందరు ఐక్యత్యతో ముందుకుపోవాల్సిన అవసరం ఎంతైన ఉందని సింగిరెడ్డి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కీసర మండలంలోని చిర్యాల్ గ్రామంలో రెడ్డి భవన ప్రారంభోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. భవన స్థల దాత సింగిరెడ్డి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిలుగాసింగిరెడ్డి లక్ష్మా రెడ్డి, మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణలు హాజరై ప్రారంభించారు.

నేడు మారుతున్న కాలంలో రెడ్డిలందరు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి,బండారు నీలం రెడ్డి,పిఏసీఎస్ డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి సింగిరెడ్డి అంజిరెడ్డి, జంగా రెడ్డి,సంజీవ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామిరెడ్డి, మల్లా రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాపి రెడ్డి, రెడ్డి సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తీగుల్ల పద్మారావుగౌడ్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; అంబర్‌పేట్‌లోని రహత్ నగర్ మస్జిద్ సమీపంలో హబీబ్ ఫాస్ట్ ఫుడ్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అంబర్ పేట్ శాసనసభ్యులు కాలేరు వెంకటేశ్ తో పాటు నేతలు, కార్పొరేటర్లు, మైనారిటీ ప్రముఖులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా నిర్వహించే ఉపవాస దీక్షలకు ప్రాముఖ్యత ఉందని, ఇఫ్తార్ విందు కార్యక్రమాలు పరమత సహనానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు సుఖసంతోషాలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జంట నగరాల ప్రజలు అన్ని పండుగలను పరస్పర సౌభ్రాతృత్వంతో జరువుకుంటారని, అన్ని కులాలు, మతాల ప్రజల సహజీవనం కొనసాగుతోందని పద్మారావు అన్నారు. ఈ పరిస్థితే భవిషత్తులో కూడా కొనసాగి ముందు తరాల వారిలో స్ఫూర్తి నింపాలని అభిలషించారు. పెద్ద సంఖ్యలో స్థానిక మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండ ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె.వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఏండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. వెంకటి కోరారు. తీవ్రమైన ఏండ,వేడి గాలులు వీచినప్పుడు ప్రజలు వడదెబ్బకు గురిఅయ్యే అవకాశం ఉందని,అందుకుగాను ముందు జాగ్రత్తలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏండలుఏక్కువగా ఉన్నందున బయటకు వెళ్ళినప్పుడుఉ తప్పని సరిగ్గా గొడుగును వాడాలని,ఏండకు బయటికి వెళ్ళిన సమయంలో తెల్లని లేదా ఇతర రంగుకల కాటన్,నూలు వస్త్రాలు ధరించాలన్నారు. నెత్తిపై టోపి లేదా రుమాలును పెట్టుకోవాలని, ఏండలో తిరిగినప్పుడు నీరు,ద్రావణాలు తప్పని సరిగ్గా ఏక్కువగా తీసుకోవాలని,ఉప్పు కలిపిన మజ్జిన,ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణమునుకాని, ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణమునుకాని తప్పని సరిగ్గా తీసుకోవాలని డా.జె. వెంకటి తెలిపారు. వీలైనంతవరకు ఏండలో తిరగకుండా ఉదయం 10గంటలలోపుకాని సాయంత్రం 5.00గంటల తర్వాతకాని పనులు చేసుకోవాలని,ఉపాధి హామీ కూలి పనులకు వె ళ్ళేవారు వారి వెంట కావల్సినంత నీటిని ఇతర ద్రావణాలను తీసుకువెళ్ళాలని, నీడకోసం టెంట్‌లను వేయించాలన్నారు.తప్పని పరిస్థితుల్లో ఏండలో తిరిగినప్పుడు తలనొప్పి,తల తిరగడం,తీవ్రమైన జ్వరం కలిగిఉండడం,మత్తు నిద్ర,కలవరింతలు,ఫిట్స్,పాక్షిక లేదా పూర్తిగా ఆపస్మారక స్థితిలోకి వెళ్ళిన వ్యక్తులను వడదెబ్బకు గురిఅయినట్లుగా గుర్తించవలెనని ఆయన తెలిపారు. వడ దెబ్బకు గురిఅయిన వ్యక్తులకు వెంటనే అందించవల్సిన ప్రథమ చికిత్స ఏమిటంటే నీడ ప్రాంతానికి చేర్పించాలని, చల్లని నీటిలో ముంచిన,తడి గుట్టతో శరీరమంతా తూడుస్తూ ఉండాలని, శరీర ఉష్టోగ్రత సాధారణ స్థాయికి వచ్చేంతవరకు ఈ విధంగా చేయాలన్నారు. వడదెబ్బకు గురిఅయిన వ్యక్తిని ఫ్యాను క్రింద పడుకోబెట్టాలని,దుస్తులను వదులుచేసి, శరీరానికి గాలి తగిలేటట్లు చూడాలన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను తరలించడానికి వెంటనే 108 అంబులెన్స్‌లకు ఫోన్ చేయాలని డా.జె. వెంకటి కోరారు. అంత ప్రమాదకరంగా లేకపోతే,వెంటనే దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి,ప్రథమ చికిత్స అందించాలన్నారు. ఈ సంవత్సరం ఏండలు,వడగాల్పుల తీవ్రత అధకంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడం జరిగిందని,ప్రతి వ్యక్తిపైన పేర్కొన్న తగిన జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బకు గురికాకుండా తమను తాము రక్షించుకోవడమేగాక ఇతరులకుకూడా పైన తెలిపిన విషయాలను తెలియజేసి, ప్రాణాపాయ పరిస్థితులకు గురికాకుండా చూడవల్సిన బాధ్యత అందరిమీద ఉందని డా.జె. వెంకటి తెలిపారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ సమిష్టిగా కల్సి పనిచేసి,ఎన్నికలను విజయవంతం చేయాలని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో, మలక్‌పేట్,ఉస్మానియా యూనివర్సిటీ,కోఠిలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను ఆయన సందర్శించారు.శిక్షణకు ఏంత మంది హాజరు అయ్యారని,ఏంతమంది గైర్హాజారు అయ్యారని శాఖలవారిగా గుర్తించి, శిక్షణకు గైర్హాజారు అయిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయవల్సిందిగా ఏ.ఆర్.ఓ. జ్యోతిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టరు శిక్షణ సందర్భంగా ఏర్పాటు చే సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏన్నికల్లో జగిరిన త ప్పిదాలు మళ్ళి జరగకుండా శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, ఏన్నికల్లో అందరు సమిష్టిగా పనిచేసి,విజయవంతం చేయాలన్నారు. భారత ఏన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఏన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా పోస్టల్ బ్యాలెట్‌ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మే,3వ తేదినుంచి 8వ తేదివరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఫారం -12ను నింపి సంతకంచేసి ఇవ్వాలన్నారు. ఏన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంవద్ద తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలి అనే అంశం ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపడం జరుగుతుందన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్, తాగునీరు,కరెంట్,మంచినీటి సౌకర్యాలు ఉండేలా చూస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ.లు,పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



# వారం రోజుల్లోగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టవల్సిన మరమ్మతు అంచనా నివేదికను అందించాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులకు సంబంధించిన పనుల తుది అంచానా నివేదికలను వారం రోజుల్లోగా ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టి.ఎస్.ఎం.ఎస్. ఐ.డి.సి.,టి.ఎస్.డబ్ల్యు.ఈ.డబ్ల్యు. ఐ.డి.టి.ఎస్.ఈ.ఆర్.ఐ.సి. కంటోన్మెంట్ బోర్డు డిప్యూటీ ఈ.వో.,డిప్యూటీ ఐ.ఓ.ఎస్.,డి.ఎల్.ఎఫ్.,విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవల్సిన మరమ్మతు పనులపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని 562 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం,పాఠశాలల్లో మేజర్ ,మైనర్ మరమ్మతులు,విద్యుత్ సౌకర్యం,పెయింటింగ్,బాలికలకోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.30.63కోట్ల నిధులను మంజూరు చేసిందని,అమ్మ,ఆదర్శ పాఠశాల ఛైర్మన్,హెచ్.ఎం.,ఏ.ఈ.,డి.ఈ.లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి ఫైనల్ ఏస్టిమేట్‌లను ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్,4న వర్క్ షాప్‌ను నిర్వహించి,కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్,పి. కదిరవన్,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి,టి.ఎస్.డబ్ల్యు ఐ.డి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫీ మియా,టీ.ఎస్.ఏం.ఎస్.ఐ.డి.సి.,ఈ.ఈ. చలపతిరావు,టి.ఎస్. ఈ.ఆర్ .ఐ.సి. ఈ.ఈ. విభన్‌కుమార్,కంటోన్మెంట్ బోర్డ్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఫణికుమార్,టి.ఎల్.ఎఫ్.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ 60వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం నాంపల్లి గృహకల్పలోని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు భారీ పూదీన దండను మెడలో వేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపి, కేక్‌ను తినిపించారు. ఈ వేడుకల్లో టి.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,శ్యామ్,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,కస్తూరి వేంకటేశ్వర్లు,టి.ఎన్.జి.ఒ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.హుస్సేనీ, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్య నాయక్,గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హాసన్,రాష్ట్ర కోశాధికారి కె. ధన్‌రాజ్,సిటీ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు,కార్యదర్శి శ్రీనివాస్‌తోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలనుంచి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులతోపాటు కార్యవర్గం ప్రతినిధులు విచ్చేసి,గడ్డం జ్ఞానేశ్వర్‌నుకల్సి కేక్ తినిపించి,ప్రత్యేకంగా జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ తన 60వ జన్మదినోత్సవ వేడుకలను అందరి సమక్షంలో ఘనంగా జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, తానుసైతం ఊహించలేదని, ఇంత పెద్ద సంఖ్యలో తోటి ఉద్యోగులు వస్తారని అనుకోలేదని,తనమీద,సంఘంపట్ల మీకు ఉన్న అభిమానానికి,తనను మనసారా ఆశీర్వదించినందుకు విచ్చేసిన టి.జి.ఓ.,టి.ఎన్.జి.ఓ.,నాల్గవ తరగతి ఉద్యోగులందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన జన్మదినోత్సవానికి ఇంత భారీగా నిర్వహించి,నాల్గవ తరగతి ఉద్యోగుల్లో ఏంతమేరకు ఐకమత్యం ఉందో చాటినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. చివరగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలకు విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకుగాను వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమార్కులు వస్తే అధోగతే

## తిరగబడ్డ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేతలు

● అక్రమార్కులకు చోటివ్వొద్దు ● వేల కోట్లు కొల్లగొట్టి కాంగ్రెస్‌లో చేరుతారా..? ● గతంలో కేసులు పెట్టించి వేధించినోళ్లు కాంగ్రెస్‌కు అవసరమా? ● కేటీఆర్ పీఏచే ఫోన్ ట్యాపింగ్ చేయించి వేధించింది వాస్తవం కాదా ● అలాంటి నేతలను చేర్చుకుంటే సహించేది లేదు ● ఎమ్మెల్సీ, మేయర్ భర్త ఆగమనంపై సర్వత్రా ఆగ్రహం ● నియోజకవర్గ స్థాయిలో చేరికల కమిటీ ఏర్పాటు ● క్లీన్ ఇమేజ్, కష్టించే వారికే కాంగ్రెస్‌లో స్థానం అంటూ తీర్మానం ● ఎమ్మెల్సీని, మేయర్ భర్తను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని హై కమాండ్‌కు ఫిర్యాదు



**తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో లేకుండా చేయాలని స్థానిక ఎమ్మెల్సీ, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ భర్త పైశాచికం ఇంకా మేము మర్వలేదని అధికారం కోల్పోయే సరికి పేనం మీది నుండి పొయ్యిలో పడ్డ చందంగా బీఆర్ఎస్ పరిస్థితి అందులో ఉండి ఇన్నాళ్లు ఏలుబడి చేసిన నాయకుల పరిస్థితి ఉందంటూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ భవిష్యత్, మున్ముందు పార్టీలో చేరే నేతల గూర్చి విస్తృాఎతంగా చర్చించి నియోజకవర్గ స్థాయిలో చేరికల కమిటీ ఏర్పాటు చేసి గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడి దోపిడీ, కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేయించి పైశాచిక ఆనందం పొందిన నేతలు ఎంతటి వారైనా చేర్చుకోవద్దని తీర్మానించారు.**

హైదరాబాద్, మేజర్ న్యూస్: అధికారం కోల్పోయే సరికి దిక్కుతోచని బీఆర్ఎస్ నేతలు తమ మాటలు ఏ ఒక్క అధికారి కేర్ చేయడం లేదని ఇక కారు దిగి చేయి స్నేహ హస్తం అందుకునేందుకు పెద్ద ఎత్తున నేతలు నేనంటే నేనంటూ క్యూ కట్టేందుకు సిద్ధం కాగా ఈ పరిస్థితిని గమనించి ఇన్నాళ్లు పార్టీని తమ భుజాలపై మోసిన నిక్కర్సైన ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ముక్యంగా గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను ఆకరణంగా కేసులు పెట్టించి హింసించి మానసిక ఆనందం అనుభవించిన పాపిష్టి నేతలను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ లో చేర్చుకోరదని తీర్మానం చేశారు. ముక్యంగా తెలంగాణ సంపద దోచుకుని కూడు కు లేని స్థితి నుండి వేల కోట్లు ఆర్జించి సరిపోదన్నట్లు కారు దిగి చేయిని(కాంగ్రెస్) పట్టు కునేందుకు తహతహలాడుతున్న అక్రమార్కులను ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోరాదని స్పష్టం చేశారు.

**నాటి ఆటో డ్రైవర్ నేడు వేల కోట్లకు ఎలా ఎదిగాడు**

... వాహన డ్రైవర్ గా జీవితం ప్రారంభించి బీఆర్ఎస్ లో పెరిగి పెద్దాయన విష వృాఎక్షంలా పార్టీని అడ్డం పెట్టుకుని నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములనే కాకా ప్రయివేటు భూములను కూడా కొల్లగొట్టి పెద్ద ఎత్తున భూదందా చేసి వేల కోట్లు సంపాదించడాని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. నాటి కాంగ్రెస్ నాయకుల ఇంటి తలువులు తట్టి మరి చందాలు వసూళ్లు చేసి ఎదిగిన శాంబిపూర్ రాజు ఎంతో మంది వ్యాపారులు, బిల్డర్లు, కాంట్రాక్టర్ల , కార్పొరేట్ స్కూల్ల వద్ద వసూళ్లు చేసి పైకి ఎదిగాడని ఆరోపించాడు. మాజీ మంత్రి కేటీఆర్, లిక్కర్ స్కామ్ మేధావి కవిత ల అండతో కుత్బుల్లాపూర్ లోనే కాకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భూ దందా చేశాడన్నారు. కేటీఆర్ అండతో ఆయన పిఏ తిరుపతి చేత కాంగ్రెస్ నేతల ఫోన్ లను ఎప్పటికప్పుడు ట్యాపింగ్ చేసి బెదిరింపులు చేసి బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డాడన్నారు. ఇలాంటి నేతలు కాంగ్రెస్ కు అవసరమా అని ప్రశ్నించారు.

**32 కోట్లు విరాలమిచ్చి 200 కోట్లు దోపిడీ చేసిండు ..**

నిజాంపేట్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి మేయర్ టికెట్ తన భార్యకు రూపాయలు 32 కోట్లకు కొనుగోలు చేశానని బహిరంగంగానే ఆరోపిస్తు గత నాలుగు సంవత్సరాలలో టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖ కాంట్రాక్టర్లు, రెవెన్యూ, శానిటేషన్ ఇలా ప్రతి డిపార్ట్మెంట్ నుండి తన మనిషుల చేత వసూళ్ళు చేయించి సుమారు 200 కోట్లు కొల్లగొట్టాడని ఆరోపించారు. ముక్యంగా అక్రమ నిర్మాణాల వద్ద ఒక్కో బిల్డింగ్ వద్ద నిర్మాణ సమయంలో 5 మార్లు వసూళ్లు చేయించిన ఘనత కేవలం మేయర్ భర్తకే దక్కుతుందన్నారు. అంతే కాక ప్రభుత్వ భూములపై కన్నేసి అసైన్, లావుని భూములను 59 జీఓ క్రింద చక్రం తిప్పి రిజిస్ట్రేషన్ చేయించి సుమారు 1000 కోట్లు కొల్లగొట్టడాని గోపాల్ రెడ్డి పై ఆరోపణలు ఉన్నాయి.. ఇలాంటి నేతలను కాంగ్రెస్లో ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోరాదని కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు.

**పట్నం పేరు బద్నాం ..**

కాంగ్రెస్ నేత పట్నం మహేందర్ రెడ్డి పేరును ఎమ్మెల్సీ బద్నాం చేస్తున్నాడని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపించాయి. కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని స్వయంగా రాష్ట సీనియర్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డే తనను పార్టీలోకి రావాలని తన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమని స్వయంగా పట్న మహేందర్ రెడ్డే తన గెస్ట్ హౌస్ కు వచ్చి ఆహ్వానించడాని ఎమ్మెల్సీ చెప్పుకుని తిరుగుతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి.. ఇక కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత స్థానంతో పాటు భేర్తు ఖరారైందని వెంకన్న స్వామికి మొక్కుకుని వస్తా అంటూ పయణమైనట్లు పెద్ద ఎత్తున దోచేస్తే, మంచి అవకాశం వస్తే ఎమ్మెల్సీ తిరుపతికి వెళ్లి నిలువుదోపిడి సమర్పించుకుంటారని బీఆర్ ఎస్ నాయకులు చర్చించుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.

**చేరికల కమిటీ ఏర్పాటు...** పార్టీ కష్ట కాలంలో పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి కృాఎషి చేసిన వారికి మాత్రమే గుర్తింపు ఇవ్వాలని అదే తరుణంలో నియోజకవర్గంలో ఇతర పార్టీ నుండి వచ్చే అక్రమార్కులు వారు ఎంతటి పెద్ద వారైనా చేర్చుకోవద్దని స్పష్టం చేశారు..ఇందుకోసం ఇక నుండి నియోజకవర్గ చేరికల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే కంటెస్టెంట్ కొలను హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాగారి భూపతిరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి సెల్ నాయకులు దమ్మని శ్రవణ్, జిమ్మి దేవేందర్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులో గంజాయి

### మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఓ కిరణం షాప్ లో గంజాయి విక్రయిస్తున్న మహిళలను మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు తెలిపారు.ఎస్ఓటీ మాదాపూర్ బృాఎందం గచ్చిబౌలి పరిధిలోని నానక్రామ్గూడలో కిరాణా దుకాణం అనురాధ బాయి అనే మహిళ కిరాణా దుకాణం నడుపుతుంది.కాగా పోలీసులు ఈ దుకాణంలో తనిఖీలు చేపట్టారు. షాపులో అమ్మకానికి ఉంచిన 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో దూల్పేట్ నుండి గంజాయిని సేకరించి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విద్యార్థులకు, కూలీలకు విక్రయిస్తున్నట్లు అనురాధ బాయి ఒప్పుకుంది. ఆమె వద్ద నుండి 39 చిన్న గంజాయి ప్యాకెట్లను, రూ.1200 నగదు, 1 మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ఇది గుర్తించి రాజకీయ నాయకులు మసులుకోవాలని దాడులకు పాల్పడిన వారికి సూచించారు. మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేంద్ర కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బిజెపి కార్యకర్తలు, నాయకులు కొందరు అక్రమంగా ప్రవేశించి దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. ఇది మీడియాపై జరిగిన దాడిగా మేము పరిగణిస్తున్నామని తెలిపారు. బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించి విలేకరుల వద్ద ఉన్న మైకులను లాక్కొని, కుర్చీలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ లో దాడులకు పాల్పడినటువంటి బిజెపి కార్యకర్తలను, నాయకులను వెంటనే గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

# జలమండలిలో 16 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీవితం లో పదవీ విరమణ అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. జలమండలి పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు జనరల్ మేనేజర్లు సహా.. 16 మంది ఉద్యోగులకు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సమయంలో అందులోనూ జలమండలి లాంటి అత్యవసర సేవల విభాగంలో పనిచేసిన వారికి సొంత వారితో సమయం గడిచే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఉద్యోగ రీత్యా కుటుంబ సభ్యులతో గడపలేని వాళ్లు.. రిటైర్మెంట్ తర్వాత ఆ లోటును పూడ్చుకోవచ్చన్నారు. భవిష్యత్తులో మరింత సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన వారిని అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఆపరేషన్స్ డైరెక్టర్స్ స్వామి, విజయరావు, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072